ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 03.04.2026 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణను దక్షిణాసియాకు వస్త్ర రాజధానిగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు తాగు, సాగునీటి సమస్య లేకుండా చూస్తోందని మంత్రి కొండా సురేఖ అన్నారు.

3. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ పథకాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.

4. వచ్చే 24 గంటల్లో తెలంగాణలో అక్కడక్కడా తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

-----------------------------

**ఆసియస్ టెక్స్టైల్ కాన్ఫరెన్స్ :**

తెలంగాణను దక్షిణాసియాకు వస్త్ర రాజధానిగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వస్త్ర పరిశ్రమకు అవసరమైన అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు, వేగవంతమైన అనుమతులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరిశ్రమకు అవసరమైన అత్యుత్తమ మానవ వనరులు కూడా తెలంగాణలో ఉన్నాయన్నారు. భారత వస్త్ర పరిశ్రమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

13వ ఆసియాన్ టెక్స్ టైల్ కాన్ఫరెన్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వస్త్ర రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదనీ, ఇది మన చేనేత వర్గాలకు జీవనాధారమన్నారు. దేశంలో పత్తిని అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి అన్నారు.

**బైట్: రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి.**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో నేతన్న కూలీగా మిగిలిపోకుండా యజమానిగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు.

**- GS,PN**

------------------------------

**మంత్రి కొండా సురేఖ**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు తాగు, సాగునీటి సమస్య లేకుండా చూస్తోందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ రోజు వరంగల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. అమృత్ 2.0 పథకం కింద ప్రజారోగ్య విభాగం నిర్వహిస్తు దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సుగుట్టలోని రంగ సముద్రం చెరువుల పునరుజ్జీవన పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధాని నగరంగా తీర్చిదిద్దే పని కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**వరంగల్ - పి టి సి**

--------------------------

**గవర్నర్**

హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో ఈనెల 9వ తేదీ నుండి పేడుకల ముగింపు కార్యక్రమానికి రావాలని గవర్నర్‌ను కోరారు. క్రీడల నిర్వహణ తీరును గవర్నర్‌కు వివరించారు.

**పీటీసీ, హైదరాబాద్**

---------------------------

**దొడ్డి కొమురయ్య**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళులు అర్పించారు.

మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా వాళ్ల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి అన్నారు.

తెలంగాణ వీరత్వానికి, సాయుధ పోరాట చరిత్రకి దొడ్డి కొమురయ్య శాశ్వత చిరునామాగా నిలిచారని నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.

**పీటీసీ. పెద్దపల్లి, నిజామాబాద్**

---------------------------

**హరీష్ రావు – గొల్ల కురుమ**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గొల్ల, కురుమలను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి పేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

**పీటీసీ – మహబూబ్ నగర్**

---------------------------

**గుడ్ ఫ్రైడే**

ఈరోజు గుడ్ ఫ్రై డే సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రదాన చర్చీల్లో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి క్రీస్తు త్యాగం, ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు.

**డెస్క్**

-----------------------------

**వివేక్ వెంకట స్వామి**

కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ పథకాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. మంచిర్యాల జిల్లా క్యాతన పల్లిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రం గా మార్చిందన్నారు.

**బైట్.... వివేక్ వెంకటస్వామి...**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్ల రూపాయల వడ్డీ కడుతున్నామని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

**పీటీసీ – మంచిర్యాల**

--------------------------------

**జీవస్ రెడ్డి**

మేడిగడ్డ బ్యారేజ్‌లో నిర్మాణం, నిర్వహణ లోపాల కారణంగా పిల్లర్లు కుంగిపోయి రెండేళ్లు గడిచినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పుబట్టారు.

**బైట్ - జీవన్ రెడ్డి**

**పీటీసీ, జగిత్యాల**

-----------------------------------

**కల్వకుంట్ల కవిత**

రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. పాఠశాల యాజమాన్యాలు 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచడం వల్ల మధ్యతరగతి తల్లిదండ్రులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోందని విమర్శించారు. వెంటనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు.

**పీటీసీ హైదరాబాద్**

-------------------------------

**విద్యుత్ సబ్ స్టేషన్లు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట, చందుర్తి మండలాల్లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**పిటిసి - రాజన్న సిరిసిల్ల**

-----------------------------------

**ఉద్యోగ అవకాశాలు**

గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నీలిమ తెలిపారు. మెదక్ జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి ఏప్రిల్ 10 లోపు సమర్పించాలని సూచించారు.

**మెదక్ - పి టి సి**

-------------------

**వాతావరణం**

వచ్చే 24 గంటల్లో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**పీఎస్**

----------------------------

**బాసర**

తెలంగాణలో ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. బాసరలో ఈ నెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

**పిటిసి నిర్మల్ జిల్లా**

----------------------------------